సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
గురువారం 27 జూన్ 2024
పేజీలు : 10

## ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్



షాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 26) :రాష్ట్ర వ్యాప్తంగా విద్యా ర్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియం త్రించాలని ఈరోజు ఏబీవిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది. మిగతా 2లో

ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు

# జడ్పీ భవనం అందుబాటులోకి తీసుకువచ్చాం

- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- రాష్ట్రంలోనే మొదటి జడ్పీ ఆఫీస్ భవనం నిర్మించుకోవడం సంతోషదాయకం
- జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి
- జడ్పీ ఆఫీస్ భవన నిర్మాణం ప్రజలకు ఎంతో ఉపయోగకరం
- కలెక్టర్ ప్రతీక్ జైన్
- జిల్లా పరిషత్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన స్పీకర్,తదితరులు
- ట్రాన్స్‌జెండర్లకు సర్టిఫికెట్లు అందజేత
- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్26)ఃవికారాబాద్ జిల్లా ప్రజలకు అధికారులు చేరువలో ఉండి మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో జిల్లా పరిషత్ కార్యాలయంను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని రాష్ట్ర అసెంబ్లీ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలో మూడున్నర ఎకరాలలో నిర్మించిన జిల్లా పరిషత్ భవనాన్ని ఆయన జడ్పీ చైర్మెన్ సునీతా మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎంఎల్ సి మహేందర్ రెడ్డి, తాండూర్ ఎంఎల్ఎ మనోహర్ రెడ్డి, చేవెళ్ళ ఎంఎల్ఎ యాదయ్య, మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేష్ గార్లతో కలిసి వేదం పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో 5 కోట్ల బడ్జెట్ తో ఆధునిక సౌకర్యాలతో గ్రామీణ, పట్టణ ప్రజలకు మరింత అతి చేరువలో సేవలను అందించేలా మిగతా 3లో

## ప్రజల మన్ననలు పొందిన చేవెళ్ల పోలీసులు

-యువకుడు ప్రాణాలను కాపాడిన చేవెళ్ల పోలీసులు



పురుగుల మందు తాగుతున్న యువకుడు

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 26) ఃఆత్మహత్యయత్నానికి పాల్పడిన యువకుని ప్రాణాలను చేవెళ్ల పోలీసులు కాపాడి శభాష్ అనిపించుకున్నారు. చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన విఠలయ్య కుమారుడు ఆనంద్ చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రిలో సెక్యూరిటీగార్డుగా పనిచేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉన్నాడు. ఇంటో చిన్న చిన్న గొడవ కారణంగా తండ్రి తిట్టాడని మనస్థాపం చెంది బుధవారం ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. టప్పర్77 పౌడర్‌ను వాటర్‌లో కలుపుకుని తాగాడని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నా కొడుకు పురుగుల మందు తాగుతూ వాట్సాప్ స్టేటస్ పెట్టాడని పోలీసులకు చెప్పగా తక్షణమే గాలింపు చేపట్టారు. జియో ట్యాగ్ ద్వారా లొకేషన్ కొనగట్టు శివాలయం సమీపంలో ఉన్నాడని చూపించింది. పోలీసులు అక్కడకు వెళ్లి చూడగా చెట్టు కింద పడుకుని ఉన్నాడని గుర్తించి ఆనంద్‌ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడు తాగిన టప్పర్77 పౌడర్ కక్కించారు. ప్రస్తుతం ఆనంద్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చాకచక్యంగా వ్యవహరించి యువకుని ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ నరేష్, హోంగార్డు రమేష్‌లను చేవెళ్ల ప్రజలు మెచ్చుకుని అభినందించారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు

## జిల్లా అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శం

- 20 లక్షల 50 వేలతో చర్చి కమ్యూనిటీ హాలు ప్రారంభం
- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి



కోటపల్లి మేజర్ న్యూస్ (జూన్ 26)ః జిల్లాలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపిన ఘనత మాదేనని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కోటపల్లి మండల కేంద్రంలోని జెడ్పీ నిధుల నుండి 20 లక్షల 50 వేలతో నిర్మించిన చర్చి కమ్యూనిటీ హాల్ ను తాండూరు ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలోని ప్రతి గ్రామాన్ని జెడ్పీ నిధులతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత మాదేనని అన్నారు. పనులు తీసుకోవడమే కాదు అందులో నాణ్యత ఉండాలని సూచించారు. మిగతా 3లో

## యాదయ్య అకాలమృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

★ముద్విన్ మాజీ సర్పంచ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే, డిసిసి అధికార ప్రతినిధి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 26): నమ్మిన సిద్ధాంతం కొరకు పట్టిన జెండా వదలకుండ పార్టీ అభ్యర్థుల గెలుపుకు అహర్నిషలు కృషిచేసిన ముద్విన్ మాజీ సర్పంచ్ యాదయ్య అకాల మరణం కాంగ్రెస్ పార్టీక తీరని లోటని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నికార్సయిన కాంగ్రెస్‌వాదిగా, ప్రజాసమస్యల పరిష్కారానికి మొక్కవోని దైర్యంతో ముందుకు సాగి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈనెల 24న దెబడగూడ గేట్ సమీపంలో రోడ్డుప్రమాదానికి గురై మృతిచెందిన మాజీ సర్పంచ్ యాదయ్య పార్థీవదేహాన్ని బుధవారం డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా యాదయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబీకులను ఓదార్చారు. అనంతరం తక్షణ సహాయంగా 5వేల రూపాయలను మాజీ సర్పంచ్ కుటుంబీకులకు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రామచంద్రనాయక్, మల్లయ్య, అశోక్ ఉన్నారు.

## మున్సిపాలిటీలో 18 వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతా

పీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జూన్ 26) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 18వ వార్డులోని అన్ని కాలనీలో సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తానని,వార్డు ను మున్సిపాలిటీలోనే ఆదర్శమైన వార్డుగా తీర్చిదిద్దుతానని టీపీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. బుధవారం కమ్మగూడలోని వశిష్ఠ కాలనీల్లో 13.50 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి సహకారంతో తమ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాములు, దామోదర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ జయరాములుకు ఘనంగా వీడ్కోలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 26): కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్న జయరాములుకు బుధవారం సి.ఐ శివప్రసాద్, పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు లభించింది. ఈసందర్భంగా హెడ్‌కానిస్టేబుల్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి ప్రజారక్షణలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సి.ఐ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమని, ఉద్యోగులంతా వృత్తిధర్మాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీవీపి ఆధ్వర్యంలో పాఠశాలల బంద్



**మొదటిపేజీ తరువాయి...** దీనిలో భాగంగా ఈ రోజు షాబాద్ మండలం లో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో లిఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బర్ల శ్రీకాంత్‌లి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండు అని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం అయి పది నుంచి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్కలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌలిక సదుపాయాలు కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని,విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25సీట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న డీఈవో,ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్,పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి విజయ్ కుమార్,ప్రవీణ్,సంగమేశ్వర్,శివ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబివిపి ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 26): అఖలభారతీయ విద్యార్థిపరిషత్ ఆమనగల్లు శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పాఠశాలల బంద్ కార్యక్రమం విజయవంతమైంది. ఏబివిపి రాష్ట్రకమిటి పిలుపుమేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను మూసివేయించారు. ఈ సందర్భంగా ఏబివిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్న నేటికి విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని ఆయోమయం ఏర్పడ్డట్లు తెలిపారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల్లో అక్రమఫీజులను నియంత్రణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు అడ్డగోలు ఫీజు దోపిడిని అరికట్టేందుకు రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్, రాష్ట్ర నాయకులు లండం మల్లేష్, నాయకులు నరేష్ గౌడ్, శ్రీధర్, అంజి, మల్లేష్, శివ చారీ, సుమన్ నాయక్ , బద్రునాయక్, సిద్దు, అంజి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన స్.ఐ బలరాంనాయక్‌కు ఘనంగా వీడ్కోలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ ( జూన్ 26): ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ కూకట్‌పల్లి హౌజింగ్‌బోర్డు కాలనీ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్న ఎస్.ఐ బలరాంనాయక్‌కు బుధవారం సి.ఐ, నూతన ఎస్.ఐ , పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.ఐ బలరాం నాయక్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి నేరాల అధుపు, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన కృషిని వివరించారు. ఈసందర్భంగా ఎస్.ఐ బలరాంనాయక్ మాట్లాడుతూ ఆమనగల్లు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తనకు సహకరించిన పోలీస్ సిబ్బందికి, ప్రజలు,ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్, పోలీసు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అచ్చున లింగ సిద్దార్థ ఎన్నిక



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 26): కాంగ్రెసు పార్టీ కార్యకర్తగా ఉన్న అచ్చున లింగ సిద్ధార్థ ను మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందజేసి వారిని నియమించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సభ్యులు ఈ విషయంలో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు అండేకార్ సురేందర్ జీ, గ్రామ ఉపాధ్యక్షులు అల్లం శ్రీకాంత్, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లాడే మహేష్, అచ్చున శ్రీనివాస్ రావు,ల సత్యం, మహేష్, సాయి, ప్రవీణ్, మల్లేష్, శివ, పవన్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## రాజ్యాంగాన్ని కించపరచడమే సిగ్గుచేటు చర్య

★బిజెపి సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 26): పార్లమెంటు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేస్తూ ఎంఐఎం సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ 18వ లోకసభలో జై పాలస్తీనా అనే నినాదం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఇది రాజ్యాంగాన్ని కించపరచడం అని సిగ్గుచేటు చర్య అని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... దేశ వ్యతిరేక శక్తులకు మద్దతు ఇచ్చేలా ప్రోత్సహించేలా తన ఉద్దేశం బయటపెట్టుకున్న అసదుద్దీన్ ఓవైసీ మజిలీస్ ఎంఐఎం పార్టీని శాశ్వతంగా రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైతు పంట పొలాలను సందర్శించిన డాక్టర్లు, అధికారుల

డాక్టర్ శ్వేత సుర్వార్, పి పద్మ





కేశంపేట్ మేజర్ న్యూస్ ( జూన్ 26): మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి, పోమాలపల్లి, అల్వాల ,గ్రామాలలో మొక్కజొన్న పంటను సందర్శించిన డాక్టర్ శ్వేత సుర్వార్ , పి పద్మ మాట్లాడుతూ... మొక్కజొన్న సాగు చేసే రైతులు విత్తనాలను . మెటరిజియం, మరియు ట్రికోడర్మ , తో విత్తన శుద్ధి చేసి విత్తనాలు నాటుకోవాలి అని అన్నారు. కత్తెర పురుగు నివారణ కోసం .నీమో ఆయిల్ ,500 ఎంఎల్ , ఒక లీటర్ నీళ్లతో కలిపి ఇమామెక్టిన్, బెంజోమెట్,0.5 గ్రాములు ఒక లీటర్ నీళ్లు ఒక వారం నుండి పది రోజుల వ్యవధిలో పిచికారి చేయాల్సిందిగా రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎన్. లలిత, సుష్మిత, వై .సుధా రైతులు శ్రీశైలం జంగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు
# జడ్పీ భవనం అందుబాటులోకి తీసుకువచ్చాం


మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.


మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి.

**మొదటిపేజీ తరువాయి...**

జిల్లా పరిషత్ కార్యాలయం అందుబాటులోకి తేవడం జరిగిందని, రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా జిల్లా పరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించుకున్నా మని, జడ్పీ చైర్మెన్ చొరవతో బిల్డింగ్ నిర్మాణం జరిగిందని, మిగతా బడ్జెట్ తో అసంపూర్తిగా ఉన్న బిల్డింగ్ ను పూర్తి చేసి రాష్ట్రం లోనే తల మానికంగా నిలిచే విధంగా తీర్చి దిద్దే అవకాశం తీసుకుంటానని తెలిపారు. జిల్లా పేదరికం, వెనుకబడి ఉన్న ప్రాంతమని, ఎక్కడో ఉన్న మారు మూల గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకొచ్చే విధంగా చేస్తామన్నారు. జిల్లాలో ఉండే ట్రాన్స్ జెండర్స్ సంక్షేమం కొరకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని, బ్యాంక్ ఋణం ఇప్పించడం, ఎం అసరమున్న మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.జిల్లా పరిషత్ చైర్మెన్ సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోనే మొదటి సరిగా జిల్లా పరిషత్ భవనం నిర్మించుకోవడం సంతోష దాయకమని భవన నిర్మాణంలో తోడ్పాటునందించిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా 3 కోట్ల నిధులు కలెక్టర్ గారి చొరవతో పూర్తి స్థాయి లో భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ,.....జిల్లా పరిషత్ భవన నిర్మాణం వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.జిల్లాలో ఉండే 14 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు ధృవీకరణ పత్రాలు అందజేస్తునట్లు తెలిపారు. ఈ సందర్భంగా 14 మంది ట్రాన్స్ జెండర్ల కు గుర్తింపు దృవీకరణ పత్రాలు సభాపతి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ సుధీర్, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల జడ్పిటిసిలు , ఎంపిటిసిలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**★ ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం....**

జిల్లా పరిషత్ కార్యాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాద య్యల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ జడ్పీ కార్యాలయ నిర్మాణానికి గత ప్రభుత్వ పాలనలో సమయానికి నిధులు అందలేదని అనడంతో.. పక్కనే ఉన్న బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య కలుగజేసుకుని జడ్పీ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన పత్రాలు తమ దగ్గరే దాచుకొని కార్యాలయ నిర్మాణానికి సంహకరించలేదని,జడ్పీ చెర్మన్ పదవికాలం ముగుస్తుండటంతో కార్యాలయ నిర్మాణం పూర్తి కాకుండానే ప్రారంభిస్తున్నారని మరియు కాంట్రాక్టు కూడా మీకు సంబందించిన వారే చేస్తన్నరని మహేందర్ రెడ్డిని ఉద్దేశించి అనడంతో ఇద్దరి మధ్య మాటమాట పెరిగింది.అక్కడే ఉన్న స్పీకర్ ప్రసాద్ కుమార్ కలగజెసుకొని సముదాయించారు.అక్కడ నుంచి ఎమ్మెల్యే కాలె యాదయ్య అలిగి భోజనం చేయకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**★ ప్రారంభోత్సవానికి దూరంగా బీఆర్ఎస్ జడ్పీటీసీలు,ఎంపిపిలు.....**

జిల్లా పరిషత్ కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన జడ్పీటీసీలు,ఎంపిపిలు దూరంగా ఉన్నారు.బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారు హజరుకాలేదు.భవన నిర్మాణం అసంపూర్తిగా ఉన్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి తన హయంలో ప్రారంభం జరుగాలని పట్టుబట్టడంతో పనులు పూర్తి కాకుండా ప్రారంభించడంపై అసహనం వ్యక్తం చేస్తూ వారు కార్యక్రమానికి దూరంగా ఉన్నట్లు తెలిసింది.

# జిల్లాలో దళితులపై దాడులు అరికట్టాలి

- అధికారులు స్పందించి దళితులకు న్యాయం చేయాలి
- ఏఎస్పీకి ఫిర్యాదు చేసిన దళిత సంఘాల నాయకులు


ఎస్పి ఆఫీస్‌లో ఫిర్యాదు చేస్తున్న బాధితులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 26): వికారాబాద్ జిల్లాలో దళితులపై దాడులు రోజు రోజుకు ఎక్కువ అయితున్నాయని జిల్లా దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన నవాబుపేట మండలం గంగ్యాడ గ్రామానికి చెందిన బేగరి మల్లయ్య ఇంటి ముందు అదే గ్రామానికి చెందిన భానూరి ఉపేందర్ రెడ్డి గత నెల 20న సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో మల్లయ్య ఇంటి ముందు మలవిసర్జన చేశాడని అదే సమయంలో ఇంటి యజమాని అయిన బేగరి మల్లయ్య అన్న ఇంటి ముందు ఎందుకు మూత్రం పోస్తున్నావని ప్రశ్నించగా ఉపేందర్ రెడ్డి కులం పేరుతో దూషించినట్లు తెలిపారు. ఈ విషయమై మల్లయ్య మరుసటి రోజు నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. బాధ్యుతుడైన మల్లయ్య గతంలో జిల్లా ఎస్పీ కోట రెడ్డికి, డి.ఎస్.పి శ్రీనివాస రెడ్డికి ఫిర్యాదు చేయడంతో జూన్ 8న ఉపేందర్ రెడ్డిపై కేసు నమోదు చేశారని ఇప్పటివరకు నిందితున్ని రిమాండ్ కు పంపించక పోవడంతో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులకు బాధితుడైన మల్లయ్య ఈనెల 24న ఫిర్యాదు చేశాడన్నారు. అయినా ఎవరు స్పందించకపోవడంతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డికి బుధవారం బాధ్యతుడైన మల్లయ్య జిల్లాలోని దళిత సంఘాల నాయకులతో కలిసి (ఏ ఎస్ పి ) రవీందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఏ.ఎస్.పి రవీందర్ రెడ్డి త్వరలోనే పూర్తి విచారణ చేసి రిమాండుకు పంపుతామని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరాజు, జిల్లా అధ్యక్షుడు గాలయ్య, ప్రగతిశీల జిల్లా కన్వీనర్ గీత, జిల్లా దళిత సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ జగదీష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఆనందం, వివిధ దళిత సంఘాలకు చెందిన నాయకులు శ్రీను, జాన్, అర్జున్, మల్లేశం, విట్టల్, పాండు, జంగయ్య, శ్రీశైలం, రామచందర్, ప్రభాకర్, శ్రీనివాస్, అంజయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

పరిగి మేజర్ న్యూస్ (జూన్ 26): పరిగిపట్టణంలో ఇంటర్నేషనల్ ఆంటీ డ్రగ్ డే సందర్భంగా గ్లోబల్ కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించిన పోలీసులు ర్యాలీలో గంజాయి మాదాక, ద్రవ్యల నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పి స్తూ పోలీసులు విద్యార్థులతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ పరిగి గ్లోబల్ కళా శాల నుండి పరిగి బస్టాండు దగ్గర ఉన్న కోర్టు వరకు గ్లోబల్ కళాశాల విద్యార్థుల తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన జరగాలంటే యువత వల్లే సాధ్యమవుతుందని తెలిపారు.అలాగే ర్యాలీకి సహకరించిన గ్లోబల్ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసిన పరిగి సిఐ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పరిగి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శం


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్పర్సన్ సునీత రెడ్డి

తీసుకున్న పనిని పదిమంది మెచ్చేలా చేస్తే మనకు భవిష్యత్తు ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... ఈ ప్రాం త అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కి ఏ పని కావాలన్నా తమను సంప్రదిస్తే అమలు చేసే బాధ్యత నాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో.... ఎంపీపీ నల్లల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, పెద్దముల్ జడ్పిటిసి దారాసింగ్, బంట్వారం జడ్పిటిసి సంతోషరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డకింది అంజయ్య, వైస్ చైర్మన్ నారాయ ణరెడ్డి, మాజీ సర్పంచులు నక్కల విజయలక్ష్మి,చిట్టెంపల్లి బాలమణి, జ్ఞానేశ్వర్, మాజీ ఉప సర్పంచ్ జంగం సంగయ్య, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా బషీరాబాద్ మండల సర్వసభ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

బషీరాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 26): :బషీరాబాద్ మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సర్వసభ సమావేశం లో ఈ సందర్భంగా పలువురు అధికారులు శాఖా పరమైన సమస్యలు చదివి వినిపించారు. జడ్పీ చైర్పర్సన్ సున్నిత మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే బుయ్యాని మనోహ ర్ రెడ్డి, అధికారులు ఇచ్చిన నివేదికను అంశాలపై హారతిశారు గ్రామాలలో నిరంతరం విద్యుత్తు వైద్యం విద్య అందుబాటులో ఉండాలని అన్నారు. అదేవిధం గా గ్రామాలు ఎప్పటికప్పుడు పరి శుభ్రంగా ఉంచుకోవా లన్నారు. ఈ సందర్భం గా ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ చివరి జనరల్ బాడీ మీటింగ్ లో తనకిచ్చిన ఈ అవకాశం నీకు ఎంపిటిసి లకు సర్పంచులకు వివిధ శాఖల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఎంపీటీసీలకు సన్మానం కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వై వెంకటేశం, ఎంపీ ఓ రమేష్, ఎస్సై రమేష్ కుమార్, పంచాయతీరాజ్ ఏ ఈ వంశీకృష్ణ, వివిధ శాఖల అధికారులు కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్,ఎంపీటీసీలు శ్రీనివాస్, శ్రీధర్ ,రాజు, సురేష్ రేఖ పవన్ ఠాకూర్, తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను కలుసుకున్న యూనియన్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 26): తెలంగాణా సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ నూతన కమిషనర్ గా నియమితులైన జ్యోతి బుద్ద ప్రకాష్ (ఐ.ఏ.ఎస్)ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు, సంఘం నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ సర్వే డిపార్ట్మెంట్ లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారని యూనియన్ నాయకులు వెల్లడించారు. అలాగే, ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వటం పట్ల సంఘ నాయకులు కృతజ్ఞతలు, హర్షం వ్యక్తం చేశారు.కమిషనర్ ను కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్. నరిహరి రావు, ప్రధాన కార్యదర్శి ఎం.రాంచందర్, కోశాధికారి వి.శ్రీరాం, నాయకులుఆర్. కేశవులు, ఎం. నాగేందర్, ఏ. ఇనేష్ లున్నారు. ఇప్పటికైనా, సుధీర్ఘ కాలంగా పెండింగ్ లో వున్న తమ సమస్యలు ఈ కమిషనర్ ద్వారా పరిష్కారమావుతాయన్న ఆశాభావాన్ని సంఘ నాయకులు వ్యక్తం చేశారు.

# విద్యారంగంపై ప్రభుత్వం సవతితల్లి ప్రేమ

## ▶▶ ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి ▶▶ ఏబీవీపీ నగర కార్యదర్శి మహిపాల్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 26) :విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తుందని, విద్యరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ఏబీవీపీ నగర కార్యదర్శి మహిపాల్ మండిపడ్డారు. ఏబీవీపీ ఇచ్చిన పిలుపు మేరకు చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలను బంద్ చేయించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ....ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలల్లో ఫీజులను నియంత్రించాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై 15రోజులు గడుస్తున్న విద్యార్థులకు పాఠ్యాపుస్తకాలు అందించకపోవడం సిగ్గుచేటాన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలికవసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని మండిపడ్డారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూ పేరుతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25సీట్లు కేటాయించాలన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈవో, పాఠశాలలో అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బంద్‌కు అన్ని పాఠశాలలు సహకరించి విజయవంతం చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాఘవేందర్, ప్రదీప్, ప్రేమ్, శివ, శ్రీనాథ్, రేవంత్,శివ, అనంద్, మహేశ్, శ్రీనివాస్, సంతోష్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 26) : రైతుల రుణమాఫీ పై రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపి ఒకే విడతలో రెండు లక్షల రుణాన్ని మాఫీ చేసి రైతులకు విముక్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి గట్టుఇప్పలపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసయ్య, మాజీ ఉపసర్పంచులు కత్తి హరికిషన్ రెడ్డి, చంద్రమౌళి, సీనియర్ నాయకులు, రైతులు, బాపురెడ్డి, పాండు, భీమనపల్లి చంద్రయ్య, రఘుమా రెడ్డి, మోసయ్య, ప్రశాంత్ రెడ్డి, పరమేష్, నరహరి, ముత్యాలు, తిరుమల్ రెడ్డి, నాగయ్య, అంజయ్య, జంగయ్య, శివయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సమస్యలను పరిష్కరించండి

## వేం నరేందర్ రెడ్డిని కలిసి సమస్యలు వివరించిన చేనేత విభాగం అధ్యక్షులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 26):చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేనేత విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కోరారు.టిపిసిసి చేనేత విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి చేనేత కార్మికుల సమస్యలను వివరించి,రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మన్ గా గూడూరు శ్రీనివాసులు నియమించాలని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలో చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, అండగా ఉండాలన్నారు.మనకు తినే ఆహారము ఎంత ముఖ్యమో అలానే కట్టుకునే బట్ట కూడా అంతే అవసరమన్నారు. అలాంటి చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆసరా కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాసులు, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి సింగిశెట్టి సత్య సాయిబాబు, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి కోణం పేట నరసింహారావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మసున రవికుమార్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, గ్రేటర్ హైదరాబాద్ చేనేత విభాగం అధ్యక్షులు ఏలే నరేందర్, బొడ్డు శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## జాజాల రుద్రకుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 26) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్‌లో ఆటో కార్మికుల సమస్యను పరిష్కరించాలని ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నార్సింగి మున్సిపల్ అధ్యక్షులు మహిపాల్‌యాదవ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోకాపేట్‌లో ఏళ్ల తరబడి చంద్రారెడ్డి చౌరస్తా నుంచి సీబీఐటీ, గచ్చిబౌలీ చౌరస్తా, లంగర్‌హౌజ్ వరకు ఆటోలు నడుపుతూ ఆటో కార్మికులు జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలో స్థానికంగా సరైన అడ్డా చూపించకపోవడంతో ఆటోలు పెట్టుకునేందుకు కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులకు వివరించినా పట్టించుకోవడం లేదని వివరించారు. అసలే ప్రయాణికులు లేక ఇబ్బందులు పడుతున్న ఆటోవాలాలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. అంతేకాకుండా రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గండిపేట్ మండల కన్వీనర్ దప్పు ప్రవీణ్‌కుమార్, ఎం.కుమార్, యాదగిరి, రాకేష్, ఉపాధ్యక్షులు నారాయణ, పి.సుధాకర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఫీడర్లపై సమగ్ర సర్వే

★విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

★ మండల విద్యుత్ అధికారి సత్యనారాయణ



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 26) : మండలంలోని విద్యుత్ పీడర్లపై సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని మండల విద్యుత్ అధికారి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో 11కేవీ పీడర్లపై సోమవారం నుండి సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని 11కేవీ ఫీడర్ పరిధిలో ఉన్న ప్రతి స్తంభం వివరాలను సేకరించి వాటిని ప్రత్యేక యాప్‌లో నమోదు చేసి వివరాలను పై అధికారులకు వెల్లడిస్తామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పూర్తిగా సర్వే నిర్వహిస్తున్నామని మండలంలో ఉన్న విద్యుత్ సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని కావున మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సర్వేలో సిబ్బంది లైన్ ఇన్స్‌స్పెక్టర్ రెహమాన్, ఆనంద్, లైన్‌మెన్ రాంచంద్రయ్య, జూనియర్ లైన్‌మెన్ ఇబ్రాహీం, అర్టిజన్ రవీంద్ర చారి తదితరులు ఉన్నారు.

# కలకొండ గ్రామ నిరుద్యోగ యువకుడికి ఎమ్మెల్యే కసిరెడ్డి అభినందనలు

★బి.ఎన్.రెడ్డి తెలంగాణ చౌరాస్తాలో డొంకి మహిపాల్‌కు చెందిన టీస్టాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

★యువత ప్రభుత్వ ఉద్యోగాలకొరకు ఎదురుచూడకుండ స్వయం ఉపాధి రంగాల్లో రాణించి కుటుంబాలను చక్కదిద్దుకోవాలని పిలుపు

★వివరాలు వెల్లడించిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 26): మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకుడు డొంకి మహిపాల్‌ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. హైద్రాబాద్ బిఎన్‌రెడ్డి నగర్‌లోని తెలంగాణ చౌరాస్తాలో డొంకి మహిపాల్ నెలకొల్పిన డికాషన్ ద టీ బార్ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై తనతో పాటు మాడ్గుల జడ్పిటిసి , రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, కలకొండ తాజా మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు గొర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి టీస్టాల్‌ను ప్రారంభించారని బికెఆర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురుచూడకుండ తమకు నచ్చిన, నైపుణ్యం కలిగిన రంగాల్లో స్వయం ఉపాధితో కుటుంబాలను చక్కదిద్దుకోవాలని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారని ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి వివరించారు.

# మాడ్గులలో ఏబివిపి పాఠశాలల బంద్ విజయవంతం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 26): ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, సౌకర్యాల పెంపుతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమ ఫీజుల వసూళ్ళు, పాఠ్యపుస్తకాల విక్రయాన్ని అరికట్టడంలో ప్రభుత్వం ఉదాసీనతగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్రకమిటి పిలుపుమేరకు బుధవారం మాడ్గుల మండలంలో ఏబివిపి పాఠశాలల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏబివిపి మండల నాయకులు దండు కార్తీక్‌గౌడ్, బిజెవైఎం మండల మాజీ అధ్యక్షులు గౌని చంద్రశేఖర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో వివధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల విద్యాధికారి సర్దార్‌నాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నాయకులు దార్ల రాకేష్, పవన్, గణేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

- మత్తుతో జీవితాలు చిత్తు
యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత
- వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి
- వికారాబాద్‌లో ర్యాలీ నిర్వహించిన పోలీస్ అధికారులు



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూన్26):డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ ఎక్స్ రోడ్డు నుండి ఎంఆర్పి పెట్రోల్ పంప్ వరకు మాదకద్రవ్యాలు నిరోధం అంశంపై విద్యార్థులుతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీని జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ,... మాదక ద్రవ్యాలతో అనేక నష్టాలు జరుగుతాయన్నారు. ఒక్క రోజు ర్యాలీ నిర్వహించి మరిచి పోకుండా మాదక ద్రవ్యాల నిర్మూలనకు నడుం బిగించాలని కోరారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలు మనుషుల ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తున్నాయని, ఎంతోమంది జీవితాలు మధ్యాంతరంగా ముగిసిపోతున్నాయని, వాటిని పూర్తిగా అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడం తోపాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని, కుటుంబం ఆర్థిక పరిస్థితులతో పాటుగా, దేశ ఆర్థిక పరిస్థితులు కూడా చిన్నాభిన్నం అవుతాయని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాని నుండి ఆదిలోనే తుంచి వేయాలని కోరారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిసిఆర్బి ఇన్స్పెక్టర్ వెంకటేశం, వికారాబాద్ ఎస్‌హెచ్ఓ నాగరాజు, ధారూర్ సిఐ రామకృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండ్లిమడుగు జిపిలో రికార్డులను తనిఖీ చేసిన సిసిఆర్ బృందం



రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూన్26) : వికారాబాద్ మండలంలోని పెండ్లిమడుగు గ్రామంలో పంచాయితీలో జరుగుతున్న సమస్యలపై ప్రజల నుండి సేకరించిన సమాచారం ప్రకారం సమాచార హక్కు చట్టం -2005 ప్రకారం అనుమతి తీసుకుని పంచాయితీ కార్యదర్శి సమక్షంలో, పోలీస్ బందోబస్తును మధ్య బుధవారం కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్ సంస్థ ప్రతినిధులు రికార్డులను తనిఖీ చేశారు. పూర్తి స్థాయి రికార్డులని పరిశీలన చేసిన పిదప రికార్డులు పూర్తిగా అసంపూర్ణంగా ఉండడం, సరైన రసీదులు, పంచాయితీలో ఉండవలసిన రికార్డులు పూర్తిగా లేకపోవడం వాటి సమచారం లేకపోవడాన్ని గమనించారు. సభ్యులు సేకరించిన సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప పూర్తి స్థాయిలో రిపోర్టును తయారు చేసి, పూర్తి స్థాయి ఆధారాలతో సంబంధిత అధికారులకు అందజేస్తామని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్ సంస్థ, పౌర హక్కులు, మానవ హక్కులు, ప్రభుత్వ పథకాలు మరియు చట్టాల అవగాహన కోసం స్వచ్ఛందంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, సామాజిక సమస్యలు, అభివృద్ధి సంబంధిత ఆర్టిఐ ప్రజావాణి ఫిర్యాదులు మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో సమర్పించే అర్జీలు ఫిర్యాదులకు కూడా స్వచ్ఛందంగా సహాయ సహకారాలు అందిస్తుందని వివిధ ప్రజా అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తుందని సంస్థ సభ్యులు తెలిపారు. కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్ సంస్థ జోనల్ సెక్రెటరీ అశోక్ కాకర్ల ఆధ్వర్యంలో రికార్డులను బృందం సభ్యులు చరణ్ కాంత్, శివచంద్రం, ప్రసాద్, మణికంఠ, నరేష్, శేఖర్, రాఘవేందర్, ఏడుకొండలు, రమేష్ బాబు,కిష్టయ్య, నర్సింహులు, అహ్మద్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను నేర్చుకోవాలి

**- ఎస్‌వైఆర్ ఫౌండేషన్ చైర్మన్ సామల యాదిరెడ్డి**




విద్యార్థులతో ఫౌండేషన్ చైర్మన్ సామల యాదిరెడ్డి, సభ్యులు, నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 26) : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని ఎస్‌వైఆర్ ఫౌండేషన్ చైర్మన్ సామల యాదిరెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం ప్రథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరస్వతి విగ్రహానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం అంగన్ వాడి కేంద్రానికి స్మార్ట్ టీవి, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్ బాక్స్‌లు ఫౌండేషన్ చైర్మన్ సామల యాదిరెడ్డి మణెమ్మ రెడ్డి, ఉపాధ్యక్షుడు సామల లక్ష్మణ్ రెడ్డి అమూల్య రెడ్డి, ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, నందిత రెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఎస్‌వైఆర్ ఫౌండేషన్ తనవంతు బాధ్యతగా ముందుకు సాగుతుందని అన్నారు. సామాజిక సేవా రంగంలో తన కంటూ ప్రత్యేకతను చాటుకుంటుందని, ఇప్పటి వరకు ఎంతో మంది నిరుపేదలకు, నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రతి సంవత్సరం ఎస్‌వైఆర్ ఫౌండేషన్ బుక్స్, విద్యార్థులకు కావాల్సిన ఇతర వస్తువులు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా ప్రభుత్వ



పాఠశాలలకు పంపించాలని అన్నారు. ఈ మేరకు ఉపాధ్యాయురాలను సన్మానించారు. అనంతరం విద్యార్థులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం బ్యాంకు వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, మెట్టు నర్సింహా రెడ్డి, మెట్టు మైరెడ్డి, మెట్టు లక్ష్మణ్ రెడ్డి, సామల జగన్ మోహన్ రెడ్డి, సామల కొండల్ రెడ్డి, పి.నరేష్, బి.నర్సింహా, ఎం.భాస్కర్ రెడ్డి, బి.కాంతు, ఎన్.సత్యనారాయణ, ఎన్.సంజీవ, బి.మల్లేష్, బి.రాజీ, ఎం.తిరుమల్ రెడ్డి, ఎం.అశోక్ రెడ్డి, గుండె స్వామి, గుండె కొండ, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, టీం ఎస్.ఎస్.ఆర్ పాల్గొన్నారు.





## జూన్ 30న అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల



పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 26): దోమ మండలపరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో జూన్ 30న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరిగి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వెంకటయ్య, జేఏసీ రవీ,ఎర్రగడ్డపల్లి గోపాల్, గోవింద్,వెంకట్ రెడ్డి, సురేష్, ఉపాధ్యాలు జపర్ పల్లి వెంకటయ్య, ఆనంతయ్య, మంచనపల్లి శ్రీనివాస్,నర్సిముల,వెంకటయ్య, వివిధ సంఘాల నాయకులు గ్రామంలో అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి తాళాలు విరగొట్టి

## రూ.2 లక్షలు, 17 తులాల వెండి అపహరణ



బీరువాలో నుంచి నగదు, వెండి అపహరించుకొని దుస్తులను చెల్లచెదురుగా పడేసిన దృశ్యం

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 26): ఇంటి తాళాలు విరగొట్టి రూ.2 లక్షలు, 17 తులాల వెండి అపహరించుకు వెళ్లిన సంఘటన కొడంగల్ మండలంలో జరిగింది. హస్నాబాద్ గ్రామానికి చెందిన వెంకటయ్య, వెంకటమ్మ దంపతులు తమ పొలంలో సాగు చేసిన పంటను విక్రయించగా వచ్చిన రూ.2 లక్షలు ఇంట్లోని బీరువాలో ఉంచారు. పొలం పనులు ఉండటంతో భార్య వెంకటమ్మ తన కాళ్లకు ఉన్న 17 తులాల వెండి పట్టీలను సైతం బీరువాలో దాచి పెట్టింది. రోజు మాదిరిగా సోమవారం పొలం పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న రూ.2 లక్షలు, 17 తులాల వెండి పట్టీలను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. దీంతో బాధితులు మంగళవారం కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. గ్రామ శివారులో ఇళ్లు ఉండటంతో ఎవరు చూడరని భావించి దొంగలు దొంగతానానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ సంఘటనపై బాధితుడు పోలెపల్లి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భరత్‌రెడ్డి తెలిపారు.

## స్పౌజ్ పాయింట్స్ వినియోగంలో జరిగిన అవక తవకలను సవరించాలి

- ఉపాధ్యాయ సంఘాల నాయకుల డిమాండ్
- జిల్లా విద్యా శాఖ అధికారిణి విజయ కుమారికి వినతి పత్రం అందజేత



డిఈఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 26): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన వై. రామేశ్వర్ గౌడ్ (ఎస్.ఏ), స్పౌజ్ మాధవి జడ్పీ.హెచ్.ఎస్ బొమ్మరాస్పేట్ (శామిర్పేట మండలంలో ) పనిచేస్తున్నారనీ, వీరు పనిచేస్తున్న మండలంలోని జడ్పీహెచ్ఎస్ తుర్కపల్లి లో క్లియర్ వేకెన్సీ ఉన్నప్పటికీ తన స్పౌజ్ కు దూరపు మండలం అయిన జడ్పీహెచ్ఎస్ కాప్రా పాఠశాల ఎంచుకోవడం జరిగిందనీ, ఈ విషయంపై డిఇఓ వివరణ కోరగా సరియైన స్పందన లేదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు విమర్శించారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా , నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వై.రామేశ్వర్ ఎంప్లాయ్ ఐ.డి నెంబరు: (1431097) జడ్పిహెచ్ఎస్ కాప్రా పోస్టింగ్ రద్దుచేసి, శామిర్ పేట మండలంలోని స్పౌజ్ కు దగ్గరలోని పాఠశాలను కేటాయించాలని డి.ఎస్.ఈ ఆదేశించారాన్నారు. అందువల్ల దీనిపై చర్య తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. వారు ఈ మేరకు డి. ఈ.వో కు వినతి పత్రం సమర్పించారు. ఇందులో ఎస్.టి.యు జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా నాయకులు జయ సింహ, టి.యు.టి.ఎఫ్ జిల్లా నాయకులు విఠల్, టి.పి.టి.ఎఫ్ జిల్లా నాయకులు బ్రహ్మ చారి, టి.యు.ఎఫ్ నాయకులు శ్రీధర్ లు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 26) : రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఏబీవిపి ఆద్వర్యంలోరాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపు ఇవ్వడం జరిగింది. ఏబివిపి మండలశాఖ ఆద్వర్యంలో బుదవారం మండలం కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగిందని ఏబివిపి నగర కార్యదర్శి ఎంగి రాజు అన్నారు. ఈ సందర్బంగా ఏబీవీపి తలకొండపల్లి నగర కార్యదర్శి ఎంగి రాజు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభంమయి పది, పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్షల ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25సీట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో శరత్ కుమార్, శివ, నాగరాజు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

### మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 26) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పనుల్లో నాణ్యత తమ ప్రధాన లక్ష్యమని మున్సిపల్‌చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు కోకాపేట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వైస్ చైర్మెన్ విజయబాబులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. పనుల్లో నాణ్యత పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శివారెడ్డి, దుర్గేష్ యాదవ్, మున్సిపల్ సానిటైజర్‌ఇంచార్జ్ లచ్చిరాం, సానిటేషన్ సూపర్‌వైజర్ మైపాల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, అనిల్, బిల్ కలెక్టర్ సంజయ్, ఐదవ వార్డు ఇంచార్జ్ సంప్రిత్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లికి మాజీ సర్పంచ్ రాజునాయక్ ఘనసత్కారం

★రంగాపూర్‌లో కోటమైసమ్మ ఆలయ వార్షికోత్సవానికి వెళ్తున్న ఎమ్మెల్యేకు చాకలిదానిగుట్ట తాండ వద్ద మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుల ఘనస్వాగతం

★తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసేలా చర్యలకు ఎమ్మెల్యేకు నాట్కో కార్మికుల వినతి

నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 26): నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన కోట మైసమ్మ దేవాలయ వార్షికోత్సవ పూజల్లో పాల్గొనడానికి వెళ్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మండల పరిధిలోని చాకలదానిగుట్టతాండ వద్ద తాజా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్, కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా తాజా మాజీ సర్పంచ్ రాజునాయక్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నాట్కో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలను ఎమ్మెల్యే కు విన్నవిస్తూ పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్‌గౌడ్, పారిశ్రామికవేత్త గోవర్ధన్‌గౌడ్, నాయకులు ముడావత్ తులసిరాంనాయక్, జాంపనాయక్, బిచ్యా నాయక్, జటావత్ లక్ష్మణ్ నాయక్ , నాట్కో ఫార్మా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : సీఐ లక్ష్మారెడ్డి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 26) ః యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చేవెళ్లలోని వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని దేశాన్ని సాధించేందుకు యువత కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్సై ప్రదీప్, ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 26) రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని బుధవారం ఏబీవిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపు మేరకు మహేశ్వరం మండలంలో ఉన్న ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏబీవీపి మహేశ్వరం నగర కార్యదర్శి జమాల్ పూర్ రాఘవేంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండు అని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం అయి పది నుంచి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక సదుపాయాలు కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని,విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25సీట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న డీఈవో,ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్,పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ మహేశ్వరం టౌన్ జాయింట్ సెక్రెటరీ రాజేష్, ఏబీవీపీ మహేశ్వరం నాయకులు వంశి, స్వామి, దుర్గా, యశ్వంత్, ప్రవీణ్ ,గణేష్ ,ధనుష్ , కార్తీక్, సహిద్ ,తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవస్థానం కమాన్ ప్రారంభం...





మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 26)ః మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడలోని ఇండియన్ బ్యాంక్ లైన్‌లో కాశీ విశ్వనాథ నల్లపోచమ్మ అమ్మవారి గుడి కమన్ నూతనంగా రావుల కోలా శ్రీశైలం ఆద్వర్యంలో ఏర్పాటుచేయగా బుధవారం మణికొండ ప్రజానికంతో క లిసి అట్టహాసంగా ప్రారంభంచే శారు. అనంతరం అమ్మవారికి పూజలు నిర్వహించి ప్రజలందరికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని, వానలు సకాలంలో కురిసి కరువు కాటకాల నుండి కాపాడాలని కొరారు. కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## యాచారం ప్రాథమిక సహకార సంఘానికి నిధులు ఇవ్వండి

### యాచారం పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి



యాచారం మేజర్ న్యూస్ (జూన్ 26): రంగారెడ్డి జిల్లా సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య ను యాచారం ప్రాథమిక సహకార సంఘానికి నిధులు ఇవ్వాలని పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి కోరారు. బుధవారం యంజాల మున్సిపాలిటీలో తులిప్పి గ్రాండ్ హొటల్లో జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమావేశంలో జిల్లాలో యాచారం సహకార సంఘం బ్యాంకులో అత్యధికంగా రైతులు లోన్లు తీసుకోవడం జరిగింది. రైతుల దగ్గర రుణాలు కూడా వసూలు చేసి జిల్లా సహకార సంఘానికి చెల్లించడం జరిగిందన్నారు. మా సొసైటీ కి నిధులు ఎక్కువ ఇవ్వాలని చైర్మన్ కోరారు. చైర్మన్ స్పందించి యాచారం రైతులకు నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## ఈదమ్మ దేవాలయ నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 26) : మండల పరిదిలోని రాంపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఈదమ్మ దేవాలయ పూర్తి నిర్మాణంలో భాగంగా బుదవారం ఆలయం స్లాబ్ నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వార సిమెంట్ అందజేయడం జరిగింది. గ్రామంలో ఈదమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకారం అందజేయాలని గ్రామ ప్రజలు తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌ను కోరగా స్పందించిన ఆయన తన ట్రస్టు సహకారంతో ఆలయ నిర్మాణం చేయిస్తానని హామి మెరకు స్లాబ్ నిర్మాణానికి సిమెంట్ అందజేయడం జరిగిందని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, స్థానిక జడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ తెలిపారు. ఆలయ స్లాబ్ నిర్మాణానికి సహకరించిన ఉప్పల వెంకటేష్‌కు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, జానయ్య, శ్రీశైలం యాదయ్య, యాదయ్య, ఆంజనేయులు, శివ, యువ నాయకుడు బోదాస్ నరసింహ, పెంటయ్య, జంగయ్య, చెన్నయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుతో మహిళ మృతి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 26) : మండల పరిదిలోని చుక్కాపూర్ గ్రామ పంచాయతీ యడవల్లి గ్రామానికి చెందిన మధ్యాహ్నం భోజనం కార్మికురాలు కమలమ్మ బుదవారం పాము కాటుకు గురై మృతి చెందడం జరిగింది. కమలమ్మ మృతి విషయం తెలుసుకొన్న జిల్లా కార్యదర్శి స్వప్న స్థానిక నాయకులతో కలిసి యడవల్లి చేరుకొని కమలమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ , ఎలేషా, ఆమనగలు ఏరియా కన్వీనర్ పెంటయ్య, ఆమనగల్ మధ్యాహ్నం భోజనం పద్మ, మాడ్గుల శ్రీలత, రమాదేవి, కడ్తాల్ లక్ష్మమ్మ , అధ్యక్షులు, కార్యదర్శులు, చుక్కాపూర్ గ్రామ సిపిఎం నాయకులు పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- శ్రీ దుర్గా మల్లేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ దంపతులు
- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా: కార్పొరేటర్ బైటింటి శారధా ఈశ్వర్ రెడ్డి



శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ శారద ఈశ్వర్ రెడ్డి దంపతులు



కార్పొరేటర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు



కార్పొరేటర్ శారద ఈశ్వర్ రెడ్డి దంపతులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 26): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ కార్పొరేటర్ శారదా ఈశ్వర్ రెడ్డి అన్నారు. కార్పొరేటర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం సత్యానారాయణపురం కాలనీలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. డివిజన్ లోని పలు కాలనీ సంఘాలు, అభిమానుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... గతంలో డివిజన్లో నిర్వహించిన క్రీడోత్సవాల లో గెలుపొందిన క్రీడాకారులకి నగదు బహుమతులను అందజేశారు. ప్రత్యక్షంగా పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటు పడుతానని తన వెన్నంటే ఉండి, అభివృద్ధి కి తోడ్పాటును అందించిన కాలనీ వాసులకి, అభిమానులకి ఎల్లపుడు ఋణపడి ఉంటానని పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు రూ.21 వేలు వేతనాన్ని అమలు చేయాలి

### సిఐటీయూ జిల్లా అధ్యక్షుడు అశోక్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 26): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులకు చెల్లిస్తున్న రూ.21,000/-లు వేతనం మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని, కేటగిరీల వారీగా వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వానికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు అశోక్ విజ్ఞప్తి చేశారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకుడు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. అనంతరం ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఏ.అశోక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. పట్టణాలలో, నగరాలలో ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమిస్తున్నా మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా వివక్షతకు గురౌతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం. 60ని విడుదల చేసి కేటగిరీల వారీగా వేతనాలను రూ.15,600లు, రూ.19,600 లు, రూ.22,750 లుగా నిర్ణయించింది. ఆర్థిక శాఖ విడుదల చేసిన గవర్నమెంట్ ఆర్డర్ల ప్రకారం వివిధ కేటగిరీలకు వేతనాలు అమలు చేయకుండా జీఓఎంఎస్ నెం.4 విడుదల చేసి గుండుగుత్తగా అందరికీ ఒకే వేతనాన్ని వర్తింపజేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో మున్సిపాల్టీలలో పనిచేస్తున్న పబ్లిక్, నాన్ పబ్లిక్ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగింది. జరిగిన తప్పిదాన్ని సరిదిద్దాల్సిన సమయంలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్ జీఓఆర్టి నెం.970 తేది: 06-05-2024ను విడుదల చేసి ప్రస్తుతం పొందుతున్న వేతనాలను తగ్గిస్తూ ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ యూనియన్ రాష్ట్ర కమిటీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీని జీఓను సవరించాలని కోరగా ప్రభుత్వం జీఓఆర్టి నెం. 970ని సవరణలు చేసి జీఓఆర్ టి నెం. 1037ను విడుదల చేసి జీఓ నెం.60 మరియు జీఓ నెం.63లలో నిర్ణయించిన విధంగా కేటగిరీల వారీగా వేతనాలను అమలు చేస్తామని ప్రకటించింది. సవరణ చేసి జీఓఆర్ నెం.1037ను విడుదల చేసినప్పటికి మున్సిపాల్టీలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలని, ప్రతి సంవత్సరం ఈ సేవలను రెన్యువల్ చేసుకోవాలని ఆ జీఓలో పేర్కొన్నారు. ఈ పనులను ఎంపిక చేసిన కాంట్రాక్ట్ ఏజెన్సీలకు ఇవ్వాలని నిర్ణయించారు. దీనివల్ల గతంలో అమలు జరిగిన మళ్ళీ కాంట్రాక్ట్ దందా ప్రారంభమవుతోంది. కార్మికులు తీవ్రంగా నష్టపోతారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం జరుగుతుంది. వివిధ మున్సిపాల్టీలలో పన్నులు వసూలు చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్స్ నుండి పన్నులు వసూలు చేసే బాధ్యతలను తీసివేసి ఆ పనులను ఇతరులకు అప్పజెప్పారు. దీంతో వారికి ఉపాధి లేకుండా పోయింది. వీరికి ప్రత్యామ్నాయ డ్యూటీలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని. చెప్పారు గత ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనారోగ్యాలకు గురైన, పని చేయలేని స్థితిలో ఉన్న మున్సిపల్ కార్మికుని కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ... మున్సిపల్ కార్మికులకి ఇన్సూరెన్స్ కల్పించాలని, మరణించే కుటుంబాలను ఆదుకోవాలని, సుబ్బు, నేను, ఇవ్వాలని అధికారులు వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి లింగస్వామి మాట్లాడుతూ... గత ప్రభుత్వం అధికారం కు రాగానే కార్మికులందరికీ పర్మనెంట్ చేస్తామని ,ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం పది సంవత్సరాలు మున్సిపల్ కార్మికుల గురించి పట్టించుకోవడంలేదని చెప్పారు. ఈ ధర్నాలో సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ ఫిర్యాదిగూడ మున్సిపల్ నాయకుడు, సోమయ్య, స్వప్న, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల నరసింహ, ఎల్లయ్య ,సూరి, పెన్టేశ్,మహేశ్,సురేష్ మధు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కుర్చీల బహుకరణ

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 26):
పేద విద్యార్థుల విద్యాభివృద్ధికై నిరంతరం కృషి చేస్తామని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకి కుర్చీలు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద విద్యార్థుల విద్యాభివృద్ధికై కృషి చేసేందుకు ప్రతి ఒక్కరిలో సేవాభావం కలిగి ఉండాలన్నారు. అనంతరం కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ మాట్లాడుతూ.. పాఠశాలకు కుర్చీలు బహుకరించినందుకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యగలా రాజశేఖర్, సాల్విడ్ నర్సింలు, జి. కృష్ణ, ల్యగల సత్తయ్య, హరికృష్ణ, కేజీబీవీ ఉపాధ్య బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



కుర్చీలు బహుకరిస్తున్న పిఎస్ పిఎస్ సంఘ నాయకులు

# కురుమ సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక



నూతన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న గ్రామస్తులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 26): కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో కురుమ సంఘం నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షునిగా వార్ల శివలింగం, ఉపాధ్యక్షులుగా రామచంద్రయ్యను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కమిటీని గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. కురుమల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్ల వెంకట్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వార్ల చిన్న బీరయ్య, దయ్యాల పండు, వార్ల అంజయ్య, మాజీ అధ్యక్షులు చిన్న రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మృతి చెందిన యువకుడు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 26): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నవాబ్ పెట్ మండలం కిషన్ గూడా గ్రామానికి చెందిన మల్లేష్ (26) బుధవారం మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో తన స్నేహితులతో కలిసి తాటికల్లుతో పార్టీ ఏర్పాటు చేసుకున్నారు. పార్టీ ముగిసిన అనంతరం సొంత గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో ఇప్పాయిపల్లి రోడ్డు సమీపంలోనే ఉన్న కరెంటు స్తంభానికి ఢీకొని కిందపడిపోయాడు. గమనించిన స్థానికులు కుల్కచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు.

# అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలి

- తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్‌రావు
- మెడికల్ కళాశాల ఏర్పాటులో భాగంగా

రైతులతో అధికారుల సమావేశం



తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసరావు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 26): సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్‌రావు అన్నారు. కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి (ఎరన్‌పల్లి) శివారులోని సర్వే నెం.19లో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఇటీవలే కళాశాల ఏర్పాటు కోసం అధికారులు చేపట్టిన భూ సేకరణలో పలువురు రైతులు ససేమిర అనడం, అందులో భూమి ఇచ్చేందుకు ముందుకు వచ్చిన 23 మంది రైతులతో 33 ఎకరాల భూమికి సంబంధించి అధికారులు హద్దులను ఏర్పాటు చేశారు. మిగతా రైతులతో ఆర్డీవో శ్రీనివాస్‌రావు, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేకాధికారి (కడా) కె.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ భూ సేకరణ గురించి చర్చించారు. భూములు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్న రైతులకు ఒక్కొకరికి రూ.10 లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని అధికారులు ప్రకటించారు. భూ సేకరణ పూర్తితో త్వరలోనే మెడికల్ కళాశాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి తవ్వకాలకు తాత్కాలిక బ్రేక్..!

● విచారణకు రాని అధికార యంత్రాంగం
● అధికారుల తీరుపై అసహనం



ఆగిన తవ్వకాల పనులు

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 26)ః మండల పరిధిలోని రాంపూర్ గ్రామ సమీపంలో మట్టి(మొరం) పనులకు తాత్కాలిక బ్రేక్ పడింది. గత కొంత కాలంగా ఆ మైనింగ్, రెవెన్యూ శాఖల నుంచి, ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టిని నేషనల్ హైవే పనులకు తరలించారు. మంగళవారం రాంపూర్ సమీపంలోని సర్వేనెంబర్ 9లో అక్రమంగా కొనసాగుతున్న మట్టి తవ్వకాలు వెలుగులోకి వచ్చింది. దాదాపు ఎకర పొలంలో పెద్ద ఎత్తున యంత్రాల సహాయంతో ప్రతి రోజు వందల టిప్పర్లతో మొరంను తర లిస్తున్నారు. ఈ విషయమై ఆర్డీఓ శ్రీనివాస్ రావు దృష్టికి కూడా వెళ్లింది. ఓవర్ డ్ వెళ్తున్న ఓ మట్టి టిప్పర్ను కరన్ కోట్ పోలీసులు పట్టుకొని వదిలేశారు. ఇంత పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరుగుతున్న స్థానిక రెవెన్యూ, మైనింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అధికారుల తీరుపై గ్రామస్తులు అసహానం వ్యక్తం చేస్తున్నారు. మట్టి తరలించడం ద్వారా పెద్ద గుంత ఏర్పాడి ప్రమాదాలకు చోటు చేసుకుంటుందని అవేదన వ్యక్తం చేశారు. ఓవర్‌లోడ్ రోడ్లన్ని ధ్వంసమైతు న్నాయని పేర్కొన్నారు.

**కేసు నమోదు చేస్తాంః తహసీల్దార్**

రాంపూర్ గ్రామ సమీపంలో వ్యవసాయ పొలం నుంచి ఎలాటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలపై పొలం యజమానిపై కేసు నమోదు చేస్తాం. వ్యవ సాయ పొలంలో మట్టి తవ్వకం చట్టవిరుద్ధాం, నేరం కూడా వ్యవసాయేతర భూమిగా చేసుకొని అ తర్వాత మైనింగ్ను నుంచి అనుమతి పొంది రాయల్టీ కట్టిన తర్వాత మట్టి తవ్వ కాలు చేపట్టాలి. మైనింగ్ అధికారులకు రెవెన్యూ అధికారులు రాసిన లేఖ ఆధారంగా ఎలా మట్టి తవ్వకాలు జరుపు తారు. గురువారం మైనింగ్ అధికారులతో కలిసి రాంపూర్ వెళ్లి అట్టి పొలం యజమానిపై కేసు నమోదుతో పాటు జరిమానా విధిస్తాము

# పార్క్ జోలికి వస్తే ఖబర్దార్

## 33వ వార్డు కౌన్సిలర్ అర్ధ సుధాకర్ రెడ్డి





వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 26)ః

వికారాబాద్ మున్సిపల్ లోని వార్డ్ నెంబరు 33బిటిఎస్ కాలనీలో పార్కు స్థలం కబ్జా చేస్తే ఊరుకునేది లేదని కౌన్సిలర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆర్ద సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ విషయంపై కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నందున వార్డు ఆధ్వర్యంలో కాలనీ పెద్దలు అందరు కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ని కలిసి పార్కు స్థలం కబ్జాకు గురికాకుండా చూడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ దీనిపై త్వరలో మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని కాలనీవాసులకు న్యాయం జరిగేలా చూస్తారని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రియతమా నాయకులు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్‌ని వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ప్రసాద్ కుమార్ రెండు రోజుల్లో అధికారులను పిలిచి సమావేశం నిర్వహించి పార్క్ విషయంలో తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిటిఎస్ కాలనీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# విద్య పరంగా బషీరాబాద్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధికి కృషి చేస్తా..

● ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 26)ః బషీరాబాద్ మండలం లో సర్వసభ్య సమావేశంకు హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం జూనియర్ కళాశాల లేకపోవడం తో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విద్య సంవత్సరం నుంచి ఇక్కడ నూతన జూనియర్ కళాశాల అకాడమిక్ ఇయర్ ప్రారంభించడం జరిగిందని కళాశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి పర్చాలని ఉద్దేశంతో గత వారం రోజుల క్రితమే ఉన్నత విద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గారిని కలిసి కళాశాలకు పూర్తి స్థాయిలో టీచింగ్ - నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, అలాగే అధునాతన హంగులతో కూడిన భవనం మంజూరు చేయాలని కోరడం జరిగిందని అన్నారు, బషీరాబాద్ మండల కేంద్రము లోని బాలికల పాఠశాలకు సైన్స్ ల్యాబ్ మరియు అదనపు తరగతుల నిర్మణనికై ఇప్పటికే 27 లక్షల రూపాయలు మంజూరైనవని త్వరలోనే మండల్ హెడ్ క్వార్టర్ తో పాటు అన్ని గ్రామాల్లో కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసి అప్పులపాలు చేసి వడ్డీ భారంతో రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు కావున మన ప్రభుత్వంలో అతి త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేస్తామని అన్నారు.మహిళ సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో పని చేస్తుందని స్కూల్స్ ప్రారంభంలోనే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఘనత మన ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. అనంతరం 60 మందికి కళ్యాణ లక్ష్మి షాధీముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చెర్ పర్సన్ శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి , ఎంపిపి కరుణ అజయ్ ప్రసాద్, జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాండూరు సెగ్మెంట్‌లో 18 రేషన్ షాప్ డీలర్ల నియామకంకు నోటిఫికేషన్స్

● చివరి తేదీ వచ్చే నెల 3 ● ఆర్డీవో శ్రీనివాస్ రావు వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 26)ః తాండూరు సెగ్మెంట్‌లోనీ వివిధ మండలాల కు సంబంధించి న పలు గ్రామాల్లో 18రేషన్ షాప్ డీలర్ల నియామకం కోసం నోటిఫికేషన్ ను ప్రభుత్వం జారీ చేసింది దరఖాస్తులు చేసుకోవడానికి వచ్చే నెల జూలై మూడవ తేదీ వరకు గడువు విధించారు కొత్త డీలర్ల నియామకం కోసం శ్రీకారం చుట్టినట్లు తాండూరు ఆర్డీవో శ్రీనివాస్ రావు బుదవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు సెగ్మెంట్ లో మొత్తం 18షాప్‌లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆయన తెలిపారు ఇందులో తాండూరు లో ఏడు, యా లల్ లో ఎడు, పెద్ద ముల లో మూడు, బషీరాబాద్ లో ఒక్క షాప్ కు నోటిఫికేషన్ ఇచ్చినట్లు చెప్పారు అభ్యర్థులు అయా గ్రామాలకు చెందిన వారై ఉండాలి అని పదవ తరగతి పాసై ఉండి వయసు 18నుండి 40ఏళ్ల లోపు ఉండాలి అని అన్నారు వ్రాత పరీక్ష ఇంటర్వ్యూ తేదీలను త్వరలో ప్రకటిస్తామ ని ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు దరఖాస్తులు చేసుకునే వారు స్థానిక ఆర్డీవో కార్యాలయం లో దరఖాస్తులు చేసుకోవాలి అని ఆయన అన్నారు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అని ఆయన చెప్పారు.


# ఎన్నికల కోడ్ ముగిసినా... విగ్రహాలకు తొలగించని ముసుగులు

## - మండిపడుతున్న ప్రజలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 26) : ఎన్నికల కోడ్ ముగిసి 20 రోజులు అవుతున్నా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ కస్తూర్బా ట్రస్ట్ ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ, కస్తూర్బా విగ్రహాలకు ఉన్న ముసుగు తొలగించలేదు. ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో విగ్రహాలకు ముసుగులు కట్టారు. ఎన్నికలు ముగిసి గెలుపు ఓటుములు ప్రక్రియ పూర్తై ప్రమాణ స్వీకారాలు చేశారు. అయినా నేటికీ ఆ విగ్రహాలకు ఉన్న ముసుగులను మాత్రం తొలగించడం లేదు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బీజేఎంసీ యంత్రాంగం నిద్రమత్తును వీడి మహానీయుల విగ్రహాలకు కట్టిన ముసుగులను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ...రక్షణ గోడ ఏది



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 26):విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్న పిల్లలు, జంతువులు ప్రమాదలకు గురవుతున్న పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జల్ పల్లి మున్సిపాలిటి ఎర్రకుంట సమీపంలోని ఓవైసి కాలనిలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్,వద్ద రక్షణ గోడ లేక పోవడం, విద్యుత్ వైర్లు క్రింద ఉండటంతొ చిన్న పిల్లలు, మేకలు అక్కడకు వెళ్లి కరెంటు షాక్‌కు గురయ్యే ప్రమాదం పొంచి ఉంది. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఎలాంటి రక్షణ కవచం ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందంటున్నారు అక్కడి ప్రజలు.ఇప్పటికయినా స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు పర్యటించి ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ గోడ నిర్మించి ప్రమాదల భారిన పడకుండ కాపాడాలని స్థానిక బస్తి ప్రజలు కోరుతున్నారు.

# గెలుసు దొంగ జైలు పాలు

● ఆరు రోజుల్లో గొలుసు దొంగను పట్టుకున్న పోలీసులు
● రూరల్ సీఐ సత్యనారాయణ, కేశంపేట ఎస్సై, లింగంను అభినందించిన ఏసిపి, డిసిపి



కేశంపేట్, మేజర్ న్యూస్, (జూన్ 26): గత ఆరు రోజుల క్రితం లేమామిడి గ్రామానికి చెందిన ఏరువ జయమ్మ భర్త కృష్ణారెడ్డి అను మహిళ లేమామిడి గ్రామ శివారులో మేల కుంట, లోని తన పొలం వద్ద ఆవులని మేపుచుండగా గుర్తు తెలియని వ్యక్తులు వెనకాల నుండి వచ్చి ఆమె మెడలోని నాలుగు తులాల రెండు వరుసల బంగారు పుస్తెలతాడుని దొంగిలించుకొని పారిపోయారు. జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేశంపేట పోలీసులు విచారణ చేపట్టి అట్టి గొలుసును దొంగతనం చేసిన వ్యక్తులు హైదరాబాద్ మైలార్ దేవ్ పల్లి కి చెందిన సోమ నరేష్ తండ్రి శ్రీనివాస్ మరియు అతని భార్య బైండ్ల బిందుగా గుర్తించి వాళ్ళిద్దరిని పట్టుకొని అరెస్టు చేసి వారి నుండి నాలుగు తులాల బంగారు పుస్తెల తాడును రికవరీ చేసి బుధవారం రిమాండ్ చేసి జైలుకు పంపించారు. వీళ్ళిద్దరూ గతంలో మైలార్ దేవుని పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాళ్లు ఉంటున్న అద్దె ఇంట్లో బంగారు గాజులు దొంగతనం చేసి జైలుకు వెళ్లి వచ్చినట్టు విచారణలో తేలింది.ఇట్టి కేసును చెందించిన షాద్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కేశంపేట సబ్ ఇన్స్పెక్టర్ లింగం మరియు సిబ్బంది ని ఏసీపీ, డీసీపీ అభినందించారు. అని కేశంపేట్ పోలీసులు తెలిపారు.

# విద్యార్థి అదృశ్యం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 26): ఇంట్లో నుండి వెళ్లిన విద్యార్థి అదృశ్యమైన సంఘటన కుల్కచర్ల మండలం పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్యామలమ్మ, పుల్లయ్య కుమారుడు సిద్ధార్థ (16) శ్యామలమ్మ చెల్లెలు అయిన పద్మమ్మ అంతారం గ్రామం సిద్ధార్థ్ అక్కడే ఉంటూ పుట్టపహాడ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. కాగా పాఠశాలకు వెళ్ళనని మారం చేయడంతో పాఠశాలకు వెళ్లకుంటే మీ ఊరికి వెళ్ళమని పద్మమ్మ మందలించడంతో మంగళవారం సాయంత్రం 5గంటలకు ఇంట్లో నుండి వెళ్ళాడు. జరిగిన విషయం తన తల్లి అయినా శ్యామలమ్మకు తెలియజేశారు. ఎంతటికి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల స్నేహితులతో, బంధువుల దగ్గర అడగగా ఆచూకీ లభించకపోవడంతో బుధవారం కుల్కచర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 26): బషీరాబాద్ మండలం విశ్వసనీయ సమాచారం మేరకు మండలం పరిధిలోని మైల్వార్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేతఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మైల్వార్ గ్రామానికి చెందిన శామప్ప అనే వ్యక్తి ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 34బి 0631 గలదానిపై ఇసుక తరలిస్తుండగా బషీరాబాద్ పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ పేర్కొన్నారు.

# మైలారం గ్రామంలో నాలుగు మేకలు చోరీ

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 26): మండల పరిధిలోని మైలారం గ్రామంలో మంగళవారం రాత్రి నాలుగు మేకలు చోరీ అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన డప్పు రాములు తండ్రి నర్సానాయక్ కు చెందిన నాలుగు మేకలను కొటంలో నుంచి అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో దొంగిలించడంతో వారు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయడం జరిగిందని ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# హుండీ ఆదాయం రూ.5లక్షలు

● కొత్లాపూర్ రేణుక ఎల్లవ్వ హుండీ లెక్కింపు

● ఈవో శేఖర్ గౌడ్ వెల్లడి



హుండీని లెక్కిస్తున్న దృశ్యం

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 26): తాండూరు మండల పరిధిలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు గత నెల రోజుల నుండి కొనసాగాయి బుధవారం ఈవో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉండి లెక్కింపు కొనసాగించారు భక్తులు వేసిన కానుకలు బంగారు వెండితో పాటు, రూపాయలు, ఐదు లక్షల 24 వేల 5 వందల 94 రూపాయలు ఉండి వచ్చినట్లు అధికారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ దేవాదాయ శాఖ చైర్మన్ సందీప్ రెడ్డి, నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, గుడి అర్చకులు శ్రీనివాసులు,సాయిలు, కేకే గోపాల్, నర్సిములు, వసంత్ నాయక్, రాజయ్య,వెంకయ్య గౌడ్, మొగుళప్ప,బసి రెడ్డి, రమేష్, బి. రాజు, మలేష్, శంషొద్దీన్, అటెండర్ రవి, గ్రామ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకీ పూర్వవైభవం తేవాలి

● తెలంగాణ తొలి సీఎం కేసీఆర్

● కేసీఆర్‌ను కలసిన జడ్పీటీసీ అనిత



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 26): శామీర్‌పేట మండలంలో బీఆర్ఎస్ పార్టీకీ పూర్వ వైభవం తీసుకురావాలని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అన్నారు. బుధవారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో శామీర్‌పేట మండల జడ్పీటీసీ అనిత లాలయ్య, మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ ఫామ్ హౌజ్కు వెళ్ళి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో బీఆర్ఎస్ పార్టీని చక్కదిద్దాలని కేసీఆర్ హితబోధ చేశారు.

# యువతరం భవిష్యత్తును కాపాడాలి

## : ఎస్సై శివకృష్ణ



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 26):మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవాన్ని బుధవారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోచారం పోలీస్ స్టేషన్ ఎస్సై శివ కృష్ణ, ఎస్సై నాగేశ్వర్ రావు తో పాటు కానిస్టేబుల్ గోపి హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినియేటర్ డాక్టర్ సిహెచ్. మల్లేష, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం అధికారి పి.చిన్న శ్రీనివాస్‌రావు, ఎన్ఎస్ఎస్ యూనిట్-3 టి.పురుషోత్తం, డిపార్ట్‌మెంట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సైలు మాట్లాడుతూ... యువతరం భవిష్యత్తును కాపాడేందుకు ఈ అక్రమ ప్రవాహాన్ని అరికట్టాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సరఫరాను తగ్గించడంలో ప్రయత్నాలను మెరుగుపరచడానికి, పౌరులందరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తన యంత్రాంగాన్ని, కేంద్ర పారామిలిటరీ బలగాలతో కలిసి, సాధ్యమైనదంతా చేస్తున్నప్పటికీ, సమర్థవంతమైన చర్య కోసం స్వచ్ఛంద సంస్థల నుండి క్రియాశీల సహకారం మరియు ప్రతి పౌరుడు కీలకమని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



బషిరాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 26): బషీరాబాద్ మండలం పరిధిలోని రెడ్డి ఘనపూర్ గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దశరథ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మహబూబ్ సాబ్ అనే వ్యక్తికి తీవ్ర గాయాల య్యాయి. హైదరాబాద్ హాస్పిటల్ కి తరలించారు. ఇట్టి సంఘటన పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై పేర్కొన్నారు.

# రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలి

## మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత



కీసర, మేజర్ న్యూస్ (జూన్, 26): మండలంలోని రైతులందరూ భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల రైతులతో యాదగర్ పల్లి రైతు వేదిక యందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ... సాయిల్ హెల్త్ కార్డ్ ( ఎస్హెచ్సి) రాష్ట్రీయ క్రిషి వికాస్ యోజన పథకం కింద మేడ్చల్ జిల్లాలో కీసర మండలం ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో మొత్తం 2736 శాంపిల్స్ సేకరించాల్సి ఉందని, మొదటి విడదల్లో 25 శాతం నమూనాలు సేకరించాలన్నారు. ఈ నమూనాలను మేడ్చల్ లోని ల్యాబ్‌కు పంపించి మట్టి పరీక్షలను నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ పరీక్ష ఫలితాలను కార్డు ద్వారా రైతులకు తెలియచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్డును అనుసరించి రైతులు తమ పొలంలో ఎరువులు వాడాల్సి ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ల్యాబ్ మట్టి నమూనా పరీక్ష వ్యవసాయ అధికారిని ఆసియా బేగం, మండల వ్యవసాయ విస్తరణ అధికారి వందన, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# ఆదర్శ రైతు సహకార సంఘాలుగా తీర్చిదిద్దేందుకు బాధ్యతగా కృషి చేయాలి

## శామీర్‌పేట రైతు సహకార సంఘం చైర్మన్ మధుకర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 26) :
ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని రైతు సహకార సంఘాలకు బాధ్యతగా సేవలందిస్తు అన్ని రంగాల్లో ఆదర్శ రైతు సహకార సం ఘాలుగా తీర్చిదిద్దుటకు ఛైర్మన్లు నిరంతరం కృషి చేయాలని జిల్లా కేంద్ర సహకార సంఘం బ్యాంక్ ఛైర్మన్ సత్తయ్య హితవు చెప్పారు. శామీర్‌పేట రైతు సహకార సంఘం ఛైర్మన్, డీసీఎంఎస్ వైస్చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి రైతు సహకార సంఘంలోని రైతులకు ఉత్తమ సేవలందిస్తు సంఘం నుంచి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 26): దోమ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఒక సంవత్సరమునకు అవసరమయ్యే నోట్ బుక్స్, ఇతర వస్తువులను ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు అందజేసి, విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రమేష్ యాదవ్, దోమ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు ఆంజనేయులు గౌడ్, వెంకటేష్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు నిర్మల, మాజీ వార్డ్ మెంబర్ రమేష్,మోత్కూర్ గ్రామస్తులు సుజాత, మానెమ్మ, లింగయ్య, వెంకటయ్య,పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ యాదయ్య సేవలు చిరస్మరణీయం - కడ్తాల్ జడ్పిటిసి దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 26): ముద్విన్ మాజీ సర్పంచ్ ఈర్లపల్లి యాదయ్య గ్రామాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని కడ్తాల్ జడ్పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి అహర్నిషలు కృషిచేసే ఆయన రోడ్డుప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాదాకరమని జడ్పిటిసి పేర్కొన్నారు. కందుకూరు మండలం దెబ్బడగూడ గేట్ సమీపంలో ఈనెల 24న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కడ్తాల్ మండలం ముద్విన్ మాజీ సర్పంచ్ ఈర్లపల్లి యాదయ్య అంత్యక్రియలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, సింగల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, వివిధ గ్రామాల నాయకులతో కలిసి జడ్పిటిసి దశరథ్‌నాయక్ యాదయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ కుటుంబీకులను ఓదార్చి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ సర్పంచ్‌కు నివాళులర్పించినవారిలో మాజీ సర్పంచ్‌లు లాల్‌కోట భారతమ్మనర్సింహ్మాగౌడ్, ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు జోగు వీరయ్య, శ్రీను, జంగయ్య, వినోద్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్ల కలెక్టర్ ఆఫీస్ ముట్టడి జయప్రదం చేయాలి

★ సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 26): ఈ నెల 28 న గ్రామ పంచాయతీ సిబ్బంది కలెక్టర్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయాలని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ పిలుపునిచ్చారు. బుధవారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ... గత నాలుగు నెలల నుండి గ్రామ పంచాయతీ వర్కర్లకు వేతనాలు ఇవ్వడం లేదన్నారు. సిబ్బందితో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుదని అని అన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి పూర్వపు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీధులు శుభ్రం చేసి, మురికి కాల్వలో చెత్తచెందారం తీస్తుడడంతో అనేక రోగాలు వస్తున్నాయని, ఎంతో కష్టపడి పని చేస్తున్న జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. గత 15 తేదిన స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన ఫలితం లేకుండ పోయిందన్నారు. గ్రామ పంచాయతీల సమస్యలు తీరాలంటే కలెక్టర్ కార్యాయలం ముట్టడితో ప్రభుత్వం కనువిప్పు కలుగుతుందని బాల్ రాజ్ అన్నారు.

## సున్నం చెరువుపై పగుళ్లకు మరమత్తులు చేపట్టాలి

★ఎంపీడీవోకు వినతిపత్రం అంజదజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 26): కందుకూరు మండలం కొత్తగూడ గ్రామ సమీపంలోని సున్నం చెరువుకు పగుళ్ళు ఏర్పడ్డాయని వెంటనే మరమత్తులు చేపట్టాలని ఎంపీడీవో బి.సరితకు కొత్తగూడ మత్స్యకార్మిక సొసైటి నాయకులు వినతిపత్రం అంద జేశారు. ఈ సంద ర్భంగా మత్స్యకార్మిక సొసైటి అధ్యక్షుడు నర్సింహ ముదిరాజ్, డైరెక్టర్లు తాళ్ల బాలేష్ ముదిరాజ్, పిట్టల శేఖర్, కృష్ణ, శ్రీశైలం, నర్సింహులు వినతిపత్రం అందజేసి వివరిస్తూ... గ్రామంలో సున్నం చెరువుపై పగుళ్లు ఏర్పడాయని, వర్షాకాలం సమీపిస్తున్నదని మరమత్తులు చేపట్టకపోతే మూడు వందల ఎకరాలలో రైతుల ఆయకట్టు ఉందని, వ్యవసాయం సాగుచేస్తూ జీవనం కోనసాగిస్తున్నారని వివరించారు. గత 5 సంవత్సరాల నుండి భారీ వర్షాలు కురుస్తుండడంతో చెరువు నిండుతుందని, ప్రభుత్వ సహకారంతో చేపల పిల్లల పెంపకం ద్వారా మత్స్యకార్మిక కటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని ఎంపీడీవోకు వివరించారు. చెరువు కట్టపై చెట్లపొందలు ఉన్నాయని వాటిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మత్స్యకార్మికులు పాల్గొన్నారు.

## దొంగే దొంగ అన్న చందంగా ఉంది....

★ కుట్ర, కక్షసాధింపు చర్యలతో కేసులు

★వారికిచ్చిన డబ్బులు బ్యాంకు లావాదేవీలున్నాయి.

★13వ డివిజన్ మీర్పేట్ కార్పొరేటర్ నరేంద్ర కుమార్ అలియాస్ నందు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 26 ): తనతో కలిసి వ్యాపారం చేసి మోసగాడిగా చిత్రీకరించి అరెస్టు చేయించడం దురదృష్ట కరమని,తప్పుడు ధృవపత్రాలు సృష్టించి తనపై నిరాధారమైన ఆరోపణలతో మీర్పేట్ పి ఎస్ లో మల్లు జగదీశ్వర్ రెడ్డి, చిత్తోజీ శ్రీకృష్ణ అనే వ్యక్తులు అక్రమ కేసులు బనాయించి తనను రిమాండ్ కు పంపించారని మీర్పేట్ కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్ మొక్క నరేందర్ కుమార్ అలియాస్ నందు ఆరోపించారు. ఈ మేరకు ఆయన జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్ హోటల్ లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తాను నాన్ జ్యుడిషియల్ స్టాంపులు కాగితాలతో వారిని నమ్మించడం జరిగిందని అందరిని నమ్మించారని వాస్తవానికి మోసగాళ్లు వారే తప్ప నేను కాదని అన్నారు. తనపై ఫిర్యాదు చేసిన వారు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లాభాలు బాగా ఉంటాయని నమ్మించి తన దగ్గరనే డబ్బులు దాదాపు 31 కోట్ల 28 లక్షలు తీసుకున్నారని చెప్పారు. అయితే సదురు ఫిర్యాదు దారులపై తానే గత నవంబర్లో నాలుగో తారీఖున తనను మోసం చేశారని పిఎస్లో ఫిర్యాదు చేయగా మల్లు జగదీశ్వర్ రెడ్డి అనే వ్యక్తి పది రోజులు జైలుకు వెళ్లి వచ్చాడని, ఆ కక్షతోనే కుట్రతో తనను ఏ విధంగా నైనా జైలుకు పంపాలని చెడు ఉద్దేశంతో ఓ పథకం ప్రకారం ఫోర్జరీ దస్తావేజులు సృష్టించి తనపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. వారికి ఇచ్చిన డబ్బులు పక్కా బ్యాంకు లావాదేవాలు తో మీడియా సమక్షంలో చూపెడుతున్నానన్నారు. సామా గణేష్ రెడ్డి, జిట్ట సురేందర్ రెడ్డి , చిత్తోజ్ కృష్ణ కలిసి ఫిబ్రవరి 17న తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి నాపై 420 కేసు మరియు 13న తనకు డబ్బులు ఇచ్చినట్టు ఎటువంటి ఆధారాలు చూపెట్టకుండా తనపై కేసు పెట్టడం జరిగిందన్నారు. ఫిర్యాదు దారులు నిజా నిజాలు చూపెట్టలేక మోసగాడని ఆరోపణ చేస్తున్నారు ఇది నిజం కాదని హెచ్చరిస్తున్నానని తెలిపారు. సామ గణేష్ రెడ్డి,జిట్టా సురేందర్ రెడ్డి వద్ద 80 ఎకరాలకు సంబంధించిన భూమి పత్రాలు ఇప్పటివరకు ఇవ్వడం లేదని తన పేరున్న ఉన్న సుమారు 80 ఎకరాల భూములు కాజేసెందుకే వీరంతా కలిసి తనపై కుట్రలు పందుతున్నారని అన్నారు. ఆ ఇద్దరు తోపాటు మిగతా ఇద్దరు వ్యా పార స్తులు కుమ్మక్కై ఈ నలుగురితో నాకు నా కుటుంబ సభ్యులకు ప్రాణం భయం ఉందని హైకోర్టు నీర్ట్ ఆర్డర్ తెచ్చుకున్నాను అన్నారు. నా డబ్బులు నాకు ఇప్పిస్తూ వాళ్లపై తగు చర్య తీసుకోవాలని మీర్పేట్ కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్ మొక్క నరేంద్ర కుమార్ అలియాస్ నందు మీడియా సమక్షంలో కోరారు.

# యాచారంలో గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

**- గురుకుల పాఠశాల విద్యార్థులతో ర్యాలీ - యాచారం సీఎం శంకర్ కుమార్**



యాచారం మేజర్ న్యూస్ (జూన్ 26): యాచారం లో గంజాయి విక్రయిస్తే ఘటన చర్యలు తప్పవని సిఐ శంకర్ కుమార్ అన్నారు. బుధవారం గురుకుల పాఠశా ల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గంజాయితో విద్యార్థుల జీవితాలు నాశనం అవుతాయన్నారు. గంజాయి వివిధ మానసిక , శారీరక ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీటిలో ఆనందం, మానసిక స్థితి, సమయ భావం, ఏకాగ్రత, జ్ఞాపక శక్తి బలహీనపడటం అనే కష్టాలు ఉంటాయని ఆయన చెప్పారు. విద్యార్థులు, మరియు యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యాదయ్య, ఉపాధ్యాయులు, యాచారం సబ్ ఇన్స్పెక్టర్లు ఎస్ గోపాల్ నాయక్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ పాఠశాలల బంద్ విజయవంతం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 26): విద్యారంగం పట్ల ప్రభుత్వం కనబరుస్తున్న నిర్లక్షవైఖరికి నిరసనగా బుధవారం చేపట్టన పాఠశాలల బంద్ విజయవంతం అయింది. ఈసందర్భంగా ఏబీవీపీ కందుకూరు నగర కార్యదర్శి డిల్లి బానుప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్ర పరిపాలనపై సీఎం రేవంత్‌రెడ్డి పట్టు కోల్పోయారని, కనీసం విద్యాశాఖ మంత్రిపి అర్హత కూడా ఆయన కు లేకుండా పోయిందన్నారు. మద్యానికి మంత్రిని నియమించిన సీఎం విద్యకు మంత్రిని నియమంచకపోవడం సిగ్గుచేటన్నారు. ఇదే విషయాన్ని అనేక సార్లు విన్నవించకున్నప్పటికి దున్నపోతుమీద వర్షం పడ్డచందగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు. విద్యా విధానంలో గత ప్రభుత్వం వ్యవహిరించనట్లుగానే ఉంద ని, దానివలన ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థులు తగ్గు ముఖం పట్టారని తెలిపారు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ లేకుండా పోందచన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ విక్ర యించే, నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నా భోజనంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపి నాణ్యతలేని ఆహరాన్ని అందిస్తున్న కాంట్రాక్టరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే మెగా డిఎస్సీ ద్వారా 24 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తి చేయాలని, 25 శాతం సీట్లు ప్రైవేట్ పాఠశాలలో పేద విద్యార్థులకు ఉచితంగా కేటయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున్న ఆందోళన చేడపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలోఏబీవీపీ సోషల్‌మీడియా కన్వీనర్ తిక్కల మణికుమార్,అమరేందర్, ప్రకాష్, వంశీ, బన్నీ, వినయ్, ప్రవీణ్, కిశోర్,శ్రీనివాస్, రాజు,అభి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐకి సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 26): కందుకూరు మండల పోలీస్టేషన్‌లో ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సీఐ కె.సీతారామ్‌కు ఎంఆర్‌పీఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్మగళ్ల జంగయ్య, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ, ఊటు జంగయ్య, త్మిగళ్ల శేఖర్, కొమ్మగల్ల రాములు, నర్సింహ, చెన్నారెడ్డి, కోడిగంటి అశోక్, వివిధ పార్టీల అనుబంధ సంఘాల నాయకులు ఎడ్ల మహేష్, చంద్, ఊటు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి అమ్మకాలపై యువతకు అవగాహన కల్పించాలని సీఐకి వినతి

★ప్రగతిశీల యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లూరు భీమేష్

బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 26):రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మీర్పేట్ పోలీస్ స్టేషన్ నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన నాగరాజును కలిసి డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాల పై యువతకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం బాలాపూర్ కార్యదర్శి కొల్లూరు భీమేష్ కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇటీవల కాలంలో యువకులకు డ్రగ్స్ మహమ్మారి వారిని పట్టి పీల్చి పిప్పి చేసేదిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి మీర్పేట్ పరిధిలోని గంజాయి లాంటి మాదకద్రవ్యాల వినియోగం పెరగడం బాధాకరమైన విషయమని అన్నారు. 15 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలు మొదలుకొని యువకులు ప్రజలు మాదకద్రవ్యాలను అలవాటుగా మార్చుకొని క్రమంగా వ్యసనపరులుగా మారుతున్నారని ఇదే వారి ఆరోగ్యాన్ని తద్వారా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను అల్లకల్లోలం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీర్పేట్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా దగ్గర రక్త మైసమ్మ గుడి ఎదురుగా లెనిన్ నగర్ లోని నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మీర్పేట్ పెద్ద చెరువు కట్టపై అల్మాస్గూడలోని రాజీవ్ గృహకల్ప గాంధీనగర్ బస్తీ తదితర ప్రాంతాలను ప్రధానంగా మాదకద్రవ్యాల అమ్మకం సేవలను కొనసాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సిఐ దృష్టికి తీసుకువెళ్లారు. వీటి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని మాదకద్రవ్యాల అమ్మకం దార్లపట్ల కఠిన వైఖరి చేపట్టి ప్రజలను ముఖ్యంగా పిల్లలను యువకులను వీటి భారీ నుండి రక్షించాలని ప్రగతిశీల యువజన సంఘం విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు. దీనిపై సిఐ నాగరాజు స్పందిస్తూ అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుంటామని యువకులలో ప్రజలలో వీటి పట్ల అవగాహన కార్యక్రమాలకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ బాలాపూర్ ఏరియా కమిటీ ఉపాధ్యక్షులు నక్క రామోని, నాగరాజు, అడ్వైజర్ పగిడిమర్రి నరేష్, నాయకులు జి మహేష్, సి మహేష్, పాల్గొన్నారు.